ప్రజల కోసం ఎన్ని కష్టాలైనా ఓర్చి వారి సంక్షేమానికి పని చేస్తా..

ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణారావు



సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా ఫిబ్రవరి-09(వాయిస్ టుడే) : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్ లోని ప్రజల కోరిక మేరకు రెండు వందల డెబ్బై ఎనిమిది సర్వే నంబర్ లో ఉన్న ముప్పై గుంటల భూమిని రెండు వందల ఇరవై తొమ్మిది సర్వేనెంబర్ లోకి బదిలీ చేయడంతో ఆదివారం శాస్త్రి నగర్ వాసులు ఏర్పాటు చేసిన కృతజ్ఞత, అభినందన, ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ స్థానికుల ఇండ్ల ముందు కేటాయించబడి ఉన్న ఇట్టి స్థలాన్ని మరోచోటికి మార్చుతానని గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు చర్యలు తీసుకోవడం జరిగిందని చెప్పారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడమే తన విధానమని ఆయన స్పష్టం చేశారు. శాస్త్రి నగర్ లో రెండు కోట్లతో అభివృద్ధి పనులను దశలవారీగా చేపట్టడం జరుగుతుందని చెప్పారు. రెండు వందల డెబ్బై ఎనిమిది సర్వే నంబర్ లోని స్థలాన్ని ప్రజా అవసరాల కోసమే వినియోగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. మాజీ సర్పంచ్ సాయిలు పద్మ, మార్కెట్ కమిటీ మాజీ సాయిరి మహేందర్ దంపతుల ఆధ్వర్యంలో శాస్త్రి నగర్ వాసులు ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ప్రజల కష్టాలను తమ కష్టంగా భావించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పనితీరుకు ఆకర్షితులై శాస్త్రి నగర్ కు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం విజయ రమణారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బండ రంగస్వామి, బండ నాగరాజు, బండ రాజ్ కుమార్, నక్కల రమేష్, కూకట్ల దేవేందర్, కూకట్ల తిరుపతి, బండ శ్రీనివాస్ కొమురయ్య, బండ శ్రీనివాస్ రమేష్, రేవెల్లి శివాజీ, పర్వతం శేఖర్, బండ శంకర్ తదితరులు ఉన్నారు. వీరికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు, సాయిరి పద్మ మహేందర్, శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, సమా రాజేశ్వర్ రెడ్డి, బండ గోపాల్, గందే రాజు, బండ తిరుపతి, యం డి రఫిక్, రాజయ్య, కుమార్, కిషోర్ ముస్త్యాల రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

సింగిరెడ్డి పద్మారెడ్డికి ఘన సన్మానం

సన్మానించిన ఐ.ఐ.సి. టి కాలనీ వాసులు.

5వ డివిజన్ ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు

వాయిస్ టుడే న్యూస్, ఫిబ్రవరి 09 బోడుప్పల్ : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గా సింగిరెడ్డి పద్మారెడ్డి 5 సంవత్సరాల పదవి కాలాన్ని విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా ఐ.ఐ.సి.టి కాలనీ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సింగిరెడ్డి పద్మారెడ్డిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం,డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేసి 5వ డివిజన్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో రాజకీయంగా మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు మరింత సేవలు చేయాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐ.ఐ.సి.టి కాలనీ చీఫ్ అడ్వైజర్ బుచ్చిరెడ్డి, సెక్రెటరీ రుద్ర దాసు, మూర్తి రాజు, మరియు కమిటీ సభ్యులు కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మృతి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి 9 : (జడ్చర్ల)నవాబు పేట్ మండల పరిధిలోని చౌడూర్ గ్రామ సమీపంలో ఉన్న చెరువులో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి వలలో చిక్కుకుని మృతి చెందిన ఈ సంఘటన వివరాల ప్రకారం చౌడూర్ గ్రామానికి చెందిన పిట్టి రమేష్ (33) చెరువులో చేపల వేటకు వెళ్ళి చేపలు పడుతుండగా కాళ్ళకు వేల చుట్టుకుని మునిగి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి చనిపోవడం జరిగింది ఈ ఘటన ఆదివారం చౌడూరు గ్రామంలో చోటు చేసుకుంది. రమేష్ చెరువులో మునిగి చనిపోయిన విషయం గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు తెలిపి రమేష్ ను వెంటనే చెరువులో నుంచి బయటకు తీసి చూస్తే అప్పటికే మృతి చెందాడని రమేష్ మృతి పట్ల ఎలాంటి అనుమానం లేదు అని అతని భార్య పిట్ట అనిత స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ సందర్భంగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విక్రమ్ తెలిపారు.

అఖిల భారత పద్మశాలి అన్న సత్రం యాదగిరిగుట్ట

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట: పాతగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి రేపు జరుగబోయే కళ్యాణ మహోత్సవానికి అఖిల భారత పద్మశాలి అన్నసత్రం ఆధ్వర్యంలో పట్టు వస్త్రాలు, సారెలు, ముత్యాల తలంబ్రాలు, పాతగుట్ట ఆలయంలో పద్మశాలీలు స్వామి వారికి సమర్పించారు. లక్ష్మీ నరసింహస్వామి ఎదుర్కులు మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇందులో ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ ఈఓ భాస్కర్ రావు గారు, అఖిల భారత పద్మశాలి అన్నసత్రం అధ్యక్షులు ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో ఎదుర్కులు మహోత్సవంలో పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి: తుమ్మల

ఖమ్మం కమాన్‌బజార్: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఖమ్మంలోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఖమ్మం అసెంబ్లీ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గ్రామ పంచాయతీలు, మండల ప్రాదేశిక నియోజకవర్గాల్లో అన్నింటా కాంగ్రెస్ జెండా ఎగరాలని దిశానిర్దేశం చేశారు. ప్రజాభిమానం ఉన్న వారికే టికెట్లు వస్తాయని స్పష్టం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తల ముఖంలో ఆనందం చూడాలంటే వారికి కూడా అధికారం రావాల్సిన అవసరం ఉందన్నారు. నాయకులంతా సమన్వయంతో పని చేస్తే పార్టీ మీ దగ్గరకు వచ్చి బీఫాంలు ఇస్తుందన్నారు. శాసన సభ్యులు, మంత్రులు, ఎంపీలు అందరం కలిసి కార్యకర్తలను సమాయత్తం చేసి ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రికి మంచి పేరు తీసుకురావాలన్నదే తన అభిమతమన్నారు. ఎన్నికల్లో క్రమశిక్షణ తప్పిన వారిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ యర్లగర్ల హనుమంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, నాయకులు కమర్తపు మురళి, సాధు రమేశ్‌రెడ్డి, నల్లమల వెంటేశ్వరరావు, దొబ్బల సౌజన్య, దీప్లానాయక్ పాల్గొన్నారు.

'ప్రజల్ని మోసగిస్తే రేవంత్‌రెడ్డికి కేసీఆర్, కేజ్రీవాల్‌ల గతే'

మెట్టుగడ్డ (మహబూబ్‌నగర్): ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేస్తే సీఎం రేవంత్‌రెడ్డికి కూడా కేజ్రీవాల్, కేసీఆర్‌కు పట్టిన గతే పడుతుందని భాజపా జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఆదివారం మహబూబ్‌నగర్‌లోని భాజపా జిల్లా కార్యాలయంలో ఆమె మాట్లాడారు. దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం రోల్ మాడల్ అని మహారాష్ట్ర, దిల్లీలో గాడిద గుడ్డు ఫొటో పట్టుకుని ప్రచారం చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి అక్కడి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు. దేశంలో కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, ప్రతిపక్ష నేతగా రాహుల్‌గాంధీ పూర్తిగా విఫలమయ్యారని పేర్కొన్నారు. హామీలు నెరవేర్చని సీఎం రేవంత్‌రెడ్డి గతంలో కేసీఆర్ చేసినట్లే ప్రజలను మభ్యపెడుతున్నారని, స్థానిక సంస్థలు వస్తున్నాయనే ఇందిరమ్మ ఇళ్ల పేరిట హడావుడి చేస్తూ కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో పల్లెలు, పట్టణాల్లో కేంద్రం ఇచ్చిన నిధులతోనే అభివృద్ధి పనులు జరిగాయన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద నిర్మిస్తున్న ఇళ్లకు ఇందిరమ్మ ఇళ్లు అని పేరుపెడితే ఊరుకునేది లేదన్నారు. చిత్తశుద్ధి ఉంటే ఇందిరమ్మ ఇళ్లను ప్రత్యేకంగా నిర్మించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెబితేనే హామీలు నెరవేరుతాయని డీకే అరుణ పేర్కొన్నారు. సమావేశంలో భాజపా జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్‌రెడ్డి, నేతలు పద్మజారెడ్డి, రమేశ్‌కుమార్, కిరణ్‌కుమార్‌రెడ్డి, .రాములు, పి.సత్యం, నాగేశ్వర్‌రెడ్డి, పాండురంగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

జోరుగా.. జోడెద్దుల జాతర

జహీరాబాద్ అర్బన్-న్యాల్‌కల్: సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండల కేంద్రంలోని హజ్రత్ పీర్ గైబ్ సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవంలో భాగంగా ఆదివారం ఎద్దుల జాతర నిర్వహించారు. దర్గా 358వ ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు నిర్వహించిన పశువుల జాతరలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర నుంచి పశుపోషకులు వేలాదిగా ఎద్దులు, కోడెలు, మేలుజాతి గిత్తలు, ఆవులు తీసుకొచ్చారు. నాగల్‌గిద్ద మండలం ఎల్గోయికి చెందిన రైతు వెంకట్‌రెడ్డి ఎద్దుల జోడి రూ.2.50 లక్షలు, మరో రైతు ఎద్దు రూ.1.45 లక్షల ధర పలికింది. న్యాల్‌కల్‌కు చెందిన ప్రముఖ చిత్రకారుడు హెూతి బస్వరాజ్.. బసవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ పశువులను ఎంపిక చేసి ఎంపీ సురేష్‌శెట్కార్, టీజీఐడీసీ మాజీ ఛైర్మన్ మహ్మద్ తన్వీర్, కాంగ్రెస్ నేతలు శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, ఉర్సు ఉత్సవ కమిటీ నాయకుల చేతులు మీదుగా బహుమతులు, జ్ఞాపికలను ప్రదానం చేశారు.

కామారెడ్డి అసెంబ్లీ కార్యశాల (వర్క్ షాప్) బీజేపీ జిల్లా కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి

MLC ఎన్నికల్లో గెలుపు బీజేపీ పార్టీకి ప్రతిష్టాత్మకం

కామారెడ్డి వాయిస్ టుడే ఫిబ్రవరి 9: ఉమ్మడి కరీంనగర్ - నిజామాబాద్ - అదిలాబాద్ - మెదక్ పట్టభద్రులు మరియు ఉపాధ్యాయ ఎన్నికలకు సంబంధించి కామారెడ్డి అసెంబ్లీ కార్యశాల (వర్క్ షాప్) బీజేపీ జిల్లా కార్యాలయంలో అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా MLC ఎన్నికల జిల్లా ఇంచార్జి పెద్దోళ్ల గంగారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఉపాధ్యాయ, పట్టభద్రులు MLC ఎన్నికల్లో గెలుపు బీజేపీ పార్టీకి ప్రతిష్టాత్మకం అని అన్నారు. ఈ 15 రోజులు ప్రతి బీజేపీ కార్యకర్త ఓటర్లను ప్రత్యక్షంగా కలిసి నరేంద్ర మోది సుపరిపాలన గురించి వివరించి మొన్నటి బడ్జెట్ లో మధ్యతరగతి వాళ్ళకి ఊరట కలిగించే విధంగా నూతనంగా రూపొందించిన ఆదాయపు పన్ను విధానం, 12 లక్షల వరకు పన్ను రాయితీ, ఇంటి లోన్ తీసుకున్న వారికి తక్కువ వడ్డీ రేటు వంటి వివరాలు తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వం గత సంవత్సర కాలంగా 6 గ్యారంటీ ల పేరుతో చేస్తున్న మోసాన్ని వివరించాలని అన్నారు. నిరుద్యోగ భృతి చెల్లింపు విషయంలో మోసం చేయటమే కాకుండా, ఉద్యోగులకు వాస్తవంగా రావలసిన బెనిఫిట్ లు అందకుండా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ విధానాలు వివరించి బీజేపీ బలపరిచిన అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు, ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ వీపుల్, BJYM జిల్లా అధ్యక్షుడు వేణు, ఓబీసీ అధ్యక్షుడు బాల్ రాజు, నాయకులు శ్రీకాంత్, భరత్, శ్రీనివాస్, నరేందర్, శ్రీధర్, సంపత్, సురేష్, అనిల్, రమేష్, ప్రవీణ్, భూపాల్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ బంగారు మైసమ్మ దేవాలయ అభివృద్ధికి విరాళం అందించిన చించోడు అభిమన్యు రెడ్డి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా ఫిబ్రవరి 9 : జడ్చర్ల: జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేట (డాక్) ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన భక్తులు కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి, అభివృద్ధి నిమిత్తం బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి రూ.1.50 వేల రూపాయల నగదును విరాళంగా అందజేశారు. 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి, 2వ వార్డు కౌన్సిలర్ బుక్క మహేష్, నాయకులు కృష్ణా రెడ్డి, లింగం, మహేష్ గౌడ్ లు ఆదివారం దేవాలయాన్ని సంద్శించి బంగారు మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి రూ. 1,50.000 రూపాయల చెక్కును దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ యువనేత అభిమన్యు రెడ్డి కి దేవాలయాల, విరాళామందించి నందు కృతజ్ఞతలు తెలుపుతూ మరియు ప్రతాప్ రెడ్డి తన వంతు సాయంగా శ్రీ బంగారు మైసమ్మ దేవాలయ అభివృద్ధి నిమిత్తం రూ ఒక లక్ష 50.000 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్, గుండు చంద్రశేఖర్, మిద్దె నాగరాజు, జయ శ్రీవాత్సవ్ ఉన్నారు.

సిరిసిల్ల పట్టణ మున్నూరు కాపు నూతన కమిటీ ఎన్నిక

ముస్తాబాద్ /రాజన్న సిరిసిల్ల జిల్లా/ వాయిస్ టుడే ప్రతినిధి/మెంగని రాజు/ ఫిబ్రవరి,09: రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణ మున్నూరు కాపు పట్టణ సమన్వయ కమిటీ సభ్యులు నీలి శంకర్, గడ్డం నర్సయ్య,బొప్ప దేవయ్య, కల్లూరి రాజు ఎరుకల సూర్యప్రకాష్, మరియు పట్టణ సంఘాల అధ్యక్షుల ఆధ్వర్యంలో పట్టణ నూతన కమిటీ ని ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా: వొజ్జల అగ్గి రాములు, ఉపాధ్యక్షులుగా కుల్ల సత్తయ్య, దుమల రామకృష్ణ , ప్రధాన కార్య దర్శిగా :ఇప్పపుల లక్ష్మణ్, కోశాధికారిగా: ఐలి శ్రీనివాస్, సహాయ కోశాధికారి తోట శంకర్, సహాయ కార్యదర్శిగా కోడిమ్యాల వేణుగోపాల్, కార్యనిర్వహ కార్యదర్శిగా చల్ల రవీందర్, సంయుక్త కార్యదర్శిగా బత్తుల భూమేష్, కార్యవర్గ సభ్యులుగా శీలం రాజు, లింగంపల్లి సతీష్, పల్లికొండ నర్సయ్య, సోక్కి శ్రీనివాస్ , కాశెట్టి పరశురాములు, ఇప్పపూల రాజు, కుస మహేష్, బల్యాల శ్రీనివాస్‌లను ఎన్నుకోవడం జరిగింది.

మందుల దుకాణంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా ఫిబ్రవరి-09(వాయిస్ టుడే): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో గల మందుల దుకాణ సముదాయంలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తిని ఇరవై నాలుగు గంటలు గడవక ముందే పోలీసులు అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఎస్సై శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం మండల కేంద్రంలోని శాస్త్రి నగర్ కు చెందిన పాత దొంగ వేముల భవాని ప్రకాష్ అలియాస్ బబ్లు ఇరవై ఏడు సంవత్సరాలు గతంలో టిఫిన్ సెంటర్ నిర్వహించేవాడని జల్సా జీవితానికి అలవాటు పడి టిఫిన్ సెంటర్ లో వచ్చిన డబ్బు సరిపోకపోవడంతో సులువుగా డబ్బు సంపాదించాలనే లక్ష్యంతో దొంగతనాలు ఎంచుకొని గతంలో అనేకసార్లు జైలు జీవితం గడిపి తిరిగి వచ్చి మళ్లీ దొంగతనాలు చేసేవాడని శనివారం మండల కేంద్రంలోని శివశంకర్ మెడికల్ హాల్ లో రాత్రి సమయంలో దుకాణం మూసి ఉండడాన్ని గమనించి షట్టర్ కు వేసిన తాళం రాడ్ తో పగలగొట్టి లోపలికి ప్రవేశించి కౌంటర్లో ఉన్న ఇరవై నాలుగు వేల రూపాయలు ఒక సెల్ ఫోన్ చోరీ చేయగా చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు ఇరవై నాలుగు గంటలు గడవకముందే పూసాల రోడ్డులో మధ్యాహ్నం సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అదుపులోకి తీసుకొని పోలీసులు తమదైన పద్ధతిలో విచారించగా దొంగతనం చేసినట్లు అంగీకరించడంతో పద్దెనిమిది వేల రూపాయలు సెల్ ఫోన్ రికవరీ చేసి కేసు నమోదు చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు..